మహబాద్ పట్టణంలో..

మహబూబాబాద్ రూరల్ : ఆయుధ పూజ చేస్తున్న ఎస్పీ

గూడూరులో దహనమవుతున్న 50 అడుగుల రావణ ప్రతిమ


డోర్నకల్ పోలీసుస్టేషన్‌లో ఆయుధ పూజ చేస్తున్న పోలీసు సిబ్బంది.

వైభవంగా విజయ దశమి

- జిల్లాలో ఘనంగా దసరా వేడుకలు
- జమ్మిచెట్ల వద్ద ప్రత్యేక పూజలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: విజయ దశమి వేడుకలను శనివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగను వైభవంగా జరుపుకున్నారు. ఆలయాల్లో, జమ్మి చెట్ల వద్ద ప్రత్యేక చేశారు. రావణ వధ కార్యక్రమాలను నిర్వహించారు. పోలీస్ స్టేషన్లలో ఆయుధ పూజలు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కుటుంబ సమేతంగా ఆయుధ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ చెన్నయ్య, డీఎస్పీ తిరుపతి రావు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని హనుమంతుని కాలనీ వద్ద జరిగిన దసరా పండుగ వేడుకల్లో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మె ల్యే మురళీనాయక్, మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న పాల్గొన్నారు. కురవి, సీరోలు, ఇనుగు ర్తి, కేసముద్రం, డోర్నకల్, నెల్లికుదురు, నర్సింహులపేట, పెద్దవంగర, చిన్నగూడూరు , దంతాలపల్లి, గంగారం మండలాల్లో గ్రామగ్రామాన దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. గూడూరు మండలంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రాంలీలా మైదానంలో ఏర్పాటు చేసిన జమ్మిచెట్టుకు పూజలు చేశారు. మైదానంలో ఏర్పాటు చేసిన 50 అడుగులు రావణ ప్రతిమకు జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ జాటోత్ హుస్సేన్‌నాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్ నిప్పంటించారు. మరిపెడలో జరిగిన వే డుకల్లో ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ పాల్గొన్నారు. జమ్మిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. తొర్రూరు పట్టణంలోని యతిరాజారావు పార్క్ ప్రాంగణంలో ఓట్స్ వలంటరీ ఆర్గనైజింగ్ వారు ఏర్పాటు చేసిన రావణ వధ కార్యక్రమలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పాల్గొన్నారు. ధర్మస్థాపనకు ప్రతీకగా దసరా వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆమె రావణ ప్రతిమకు నిప్పంటించారు.

నెల్లికుదురులో..

నర్సింహులపేటలో జమ్మిపూజలో పాల్గొన్న గ్రామస్తులు

కేసముద్రంలో..

తొర్రూరలో రావణ ప్రతిమను అంటిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

మరిపెడలో జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న ఎమ్మెల్యే

బయ్యారంలో ..

పెద్దవంగరలో ..

నాణ్యమైన మాంసం విక్రయించాలి

మాంసం ప్రియుల డిమాండ్, పట్టించుకోని అధికారులు

గూడూరు, అక్టోబర్13 : మండల కేంద్రంలో నాణ్యమైన మాంసం విక్రయాలు జరగడం లేదని పలువురు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారుల అనుమతిలేని మాంసాన్ని విక్రయించడంతో తమకు ఆరోగ్యం దెబ్బతింటున్నదని ఆరోపిస్తున్నారు. కొంత కాలంగా ఈ తంతు నడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. దసరా పండుగ సందర్భంగా చాలా షాపుల్లో చనిపోయిన, రోగాలు వచ్చిన, బక్కచిక్కిన జీవాలను కోసి విక్రయించారని, ఇదేమని అడిగితే 'మీ ఇష్టం ఉంటే కొనండి.. లేకపోతే లేదు' అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని మండల కేంద్రానికి చెందిన బత్తుల లక్ష్మీనారాయణ వాపోయారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ లేకపోవడంతోనే మాంసం వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కిలోకు రూ.800 చెల్లిస్తున్నా నాణ్యమైన మాంసం విక్రయించడం లేదన్నారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే మటన్, చికెన్ షాపులపై తనిఖీలు నిర్వహించి, ప్రజలకు నాణ్యమైన మాంసం అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

దంతాలపల్లి, అక్టోబర్ 13 : వేర్వేరుగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలయ్యాయి. కుమ్మరికుంట్ల గ్రామంలో బైక్, కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు జశ్వంత్, అజయ్‌కి, రేపోణిలో కారు, బైక్ ఢీకొన్న ఘటనలో మల్లయ్యకు, ఖమ్మం నుంచి తొర్రూరుకు వెళ్తున్న ఆటో బీరిశెట్టిగూడెం వద్ద బోల్తాపడి డ్రైవర్‌కు గాయాలయ్యాయి.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-000

WANTED HOSPITAL STAFF

★PHARMACY BOYS (మందుల షాపు), OT BOYS (ఆపరేషన్ థియేటర్), SUPERVISIORS (Administrators) & LAB TECHNICIANS కావలెను. సంప్ర : గార్డియన్ హాస్పిటల్, వరంగల్. 2 to 4 PM.
NTW-0436

CHANGE OF NAME

★I, Mohammad husamoddin (Old Names) S/o. Mohammad Ekramoddin, R/o.H.No.6-4-101, Street : Arfathpura, Mandal: KORATLA-505326, District Jagtial, Telangana, Have Changed My Name as MOHAMMAD HUSSAM UDDIN
NTK-325721

SHUTTERS FOR SALE

★హనుమకొండ చౌరస్తా మహేంద్ర క్లాత్ షోరూం ప్రక్కన గల్లీలో SSN Reddy కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్‌లో 3 కమర్షియల్ షట్టర్స్ అమ్మకానికి కలవు. సంప్ర|| సెల్: 8686778662.
NTW-326423

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నెల్లికుదురులో అమ్మవారిని నిమజ్జనానికి తరలిస్తున్న యూత్ సభ్యులు

మహబూబాబాద్ పట్టణంలో


గార్లలో అమ్మవారి ఊరేగింపు.

ఘనంగా శోభాయాత్ర

- చెరువులు, వాగుల్లో అమ్మవారి నిమజ్జనం
- ముగిసిన దేవి శరన్నవరాత్రోత్సవాలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు భక్తుల పూజలు అందుకున్న అమ్మవారిని ఆదివారం గంగమ్మఒడికి సాగనంపారు. జిల్లావ్యాప్తంగా ఊరూరా, వాడవాడలా ఘనంగా శోభాయాత్రలు నిర్వహించారు. డప్పుచప్పుళ్ల నడుమ ఊరేగించారు. అనంతరం చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు.

కురవి పెద్ద చెరువు వద్ద వాయిస్ ఆఫ్ బస్టాండ్ బలగం

గార్ల: జెండా ఆవిష్కరిస్తున్న ప్రత్యేక అధికారి

జాతీయ జెండా ఆవిష్కరణ

గార్ల మసీద్ సెంటర్‌లో ఎగరేసిన మండల ప్రత్యేకాధికారి

గార్ల, అక్టోబర్ 11 : దసరా పండుగకు ఏటా మండల కేంద్రంలోని మసీద్ సెంటర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ మేరకు శనివారం ఎంపీడీవో, మండల ప్రత్యేకాధికారి మంద మంగమ్మ మసీదు సెంటర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మొదట గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ప్రత్యేకాధికారితోపాటు గ్రామపెద్దలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మసీదు సెంటర్‌లో జెండాను ఎగురవేశారు. ఆంజనేయ స్వామి గుడిలో జమ్మి పూజలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషన్‌నాయక్, సీఐ రవికుమార్, ఎస్సై జీనత్‌కుమార్, నాయకులు లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాసరావు శ్రీనావాస్, వెంకన్న, తోడేటి శ్రీనివాసరావు, నాగేశ్వర రావు, జంపాల వెంకన్న, హతీరాంనాయక్ పాల్గొన్నారు.

నకిలీ బీర్లు అమ్ముతున్నారని ధర్నా

నర్సింహులపేట : మండల కేంద్రంలోని వైన్ షాపులో నకిలీ బీర్లు అమ్ముతున్నారని ఆదివారం పలువురు యువకులు షాపు వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రామన్నగూడెం గ్రామంలోని ఓ బెల్టు షాపులో కొనుగోలు చేసిన బీరులో చెత్తాచెదారం రాగా, మండల కేంద్రంలోని వైన్ షాపులో అగిడితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై ఎస్సై సురేశ్ మాట్లాడుతూ.. డయల్ 100 ఫోన్ వచ్చిందని, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

నర్సింహులపేట: వైన్ షాపు ఎదుట ధర్నా చేస్తున్న యువకులు

వీరభద్రుడి ఆలయానికి పోటెత్తిన భక్తజనం

కురవి, అక్టోబర్ 13 : మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

వేదిక మీదికి ఆహ్వానించలేదని..

రావణ వధ వద్ద కాంగ్రెస్ నాయకుడి హల్‌చల్

తొర్రూరు, అక్టోబర్ 13 : రావణ వధ కార్యక్రమానికి వేదిక మీదికి తనను ఆహ్వానించలేదని ఓ కాంగ్రెస్ నాయకుడు హల్‌చల్ చేశాడు. దసరా సందర్భంగా శనివారం రాత్రి తొర్రూరులోని యతిరాజారావు పార్క్ ఆవరణలో నిర్వహించిన రావణవధ కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులను వేదిక మీదకు ఆహ్వానించారు. ఈ క్రమంలో తొర్రూరు సాయినగర్‌కు చెందిన మూడో వార్డు పరిధిలోని తూర్పాటి రాంబాబు అనే కాంగ్రెస్ నాయకుడు తనను వేదిక మీదికి ఆహ్వానించలేదని గొడవ మొదలు పెట్టాడు. ఎమ్మెల్యేతోపాటు కాంగ్రెస్ నాయకులు చూస్తుండగానే పెద్ద ఎత్తున ఇది అన్యాయమంటూ నినాదాలు చేసి, వేదికపైకి వెళ్లాడు. పోలీసులు అడ్డుకొని వేదిక కిందికి బలవంతంగా తీసుకొచ్చారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు కనిపించడం లేదా అంటూ రాంబాబు నినాదాలు చేసి కొద్దిసేపు హల్‌చల్ చేశాడు. కొద్దిమంది కాంగ్రెస్ నాయకులు రాంబాబును బుజ్జగించగా గొడవ సద్దుమణిగింది. ఎమ్మెల్యే ముందే గొడవ జరగడంతో కొద్దిసేపు కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోన చెందారు.

తొర్రూరు సభ వేదిక వద్ద కాంగ్రెస్ నాయకుడిని తీసుకెళ్తున్న పోలీసులు

జ్యూస్, బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీ

కురవి, అక్టోబర్ 13 : కురవి మండలం లింగ్యాతండా గ్రామంలో షెపర్డ్ ఎన్‌జీవో సహకారంతో వికాస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయదశమిని పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రజలకు జ్యూస్, బిస్కెట్ ప్యాకెట్లను కురవి ఎస్సై గంధ్రాతి సతీశ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బదావత్ రఘునాయక్, జే యుగేంధర్, వెంకన్న, బాలాజీ, రాములు. విఠల్, చందు, మదన్, సునీల్, వినోద్, అఖిల్, మాజీ అధ్యక్షుడు బానోత్ రవి పాల్గొన్నారు.

గుంజేడులో వెలసిన సీతారాములవారు

కొత్తగూడ, అక్టోబర్ 13 : మండలంలోని గుంజేడు ముసలమ్మ రోడ్డుకు లోపలి భాగంలో సీతారాములవారు వెలిశారు. కాకతీయుల ఆనవాళ్లు ఈ ప్రాంతంలోని జమ్మిచెట్టు కింద ఉన్నాయని, గతంలో కొంతమంది ఇక్కడ పూజలు కూడా చేశారని స్థానికులు తెలిపారు. సీతారాములవారు వెలిశారని తెలియడంతో స్థానికులు పెద్ద ఎత్తున పూజలు చేశారు.

పూజలు చేస్తున్న భక్తులు

మల్లన్న ఆలయానికి శంకుస్థాపన

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 13 : మండలంలోని మాధవాపురం గ్రామంలో ఆదివారం గొల్ల కురుమల ఆరాధ్యదైవం మల్లన్న ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే మురళీనాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తులందరూ కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం చెరువు కట్ట పక్కన ఉన్న గంగమ్మ ఆలయాన్ని సందర్శించారు.

రైలు కింద పడి వృద్ధురాలిమృతి

మహబూబాబాద్ రూరల్ : పట్టణంలోని 26వ వార్డు కౌన్సిలర్ స్వాతిశంకర్ మాతృమూర్తి జ్ఞానేశ్వరి(67) శనివారం రైలు కింద పడి మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులను సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి, పలువురు కౌన్సిలర్లు వారి పరామర్శించారు.

ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కుట్ర

కేసముద్రం : ప్రభుత్వ పాఠశాలల మూసివేత కుట్రలో భాగంగానే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తున్నదని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు గుండు సురేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పాఠశాలలో పరిపూర్ణ విద్యను అందిస్తే ఆయా ప్రాంతాల విద్యార్థులు వేరు ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన అవసరం లేదన్నారు. పిల్లలు ఇంటి నుంచి పాఠశాలకు వస్తే కుటుంబ సభ్యులతో ప్రేమానురాగాలు, బంధం, బాధ్యతలు, నైతిక విలువలు, కష్ట సుఖాలపై అవగాహన ఏర్పడి, ఒత్తిడి లేని జీవితాన్ని గడుపుతారన్నారు. చదువు పేరిట హాస్టళ్లకు వెళితే గ్రామాలు, తండాల్లోని ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతాయన్నారు. పాఠశాలలు మూతపడితే కొత్తగా ఉపాధ్యాయులను నియమించి ఏం చేస్తారని ప్రశ్నించారు.

రుణమాఫీని అమలు చేయాలి

కేసముద్రం : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మార్తినేని పాపారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా ద్వారా పెట్టుబడి సహాయాన్ని విడుదల చేయాలన్నారు. హైడ్రా పేరుతో చేపడుతున్న కూల్చివేతల్లో పేద ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. ఈ నెల 18న మండల కేంద్రంలోని హరిహర గార్డెన్‌లో జరుగనున్న మండల మహాసభకు ప్రజలుఅధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చాగంటి కిషన్, మోడెం వెంకటేశ్వర్లు, శ్రీశైలం, సావిత్రి, వెంకన్న, జల్లె జయరాజ్ పాల్గొన్నారు.

కుటుంబానికి అండగా మిత్రులు

కేసముద్రం, అక్టోబర్ 13 : చిన్ననాటి స్నేహితుడు మృతి చెందగా ఆయన పిల్లల చదువుకు తోటి స్నేహితులు భరోసా కల్పించారు. కాట్రపల్లి గ్రామానికి చెందిన గొట్టె శ్రీనివాస్ 2000-2001 విద్యా సంవత్సరంలో మండల కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్‌లో 10వ తరగతి చదివాడు. శ్రీనివాస్, లత దంపతులకు కుమార్తె సిరి, కొడుకు సాత్విక్ ఉన్నారు. శ్రీనివాస్ దంపతులు ఇటీవల మృతి చెందగా, వారి పిల్లలను చదివించేందుఉ చిన్ననాటి స్నేహితులు ముందుకొచ్చారు. ఈ ఏడాదికి అయ్యే రూ.40వేలను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓలం సందీప్, బుర్ర సురేశ్, నరేశ్‌గౌడ్, మమత, సుజాత, రజియా, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

మామపై కత్తితో అల్లుడి దాడి

చిన్నగూడూరు : దసరా పండుగ రోజున మామపై అల్లుడు కత్తితో దాడి చేసిన ఘటన మండలంలోని ఉగ్గంపల్లిలో శనివారం రాత్రి జరిగింది. బాధితుడు రమేశ్ కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. దసరా పండుగ రోజున గ్రామానికి చెందిన బీసు రమేశ్‌పై అదే గ్రామానికి అతడి అల్లుడు దాసరి యాకన్న కత్తితో దాడి చేశాడు. అడ్డొచ్చిన కుటుంబ సభ్యులపై కూడా దాడి చేయడంతో వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, తమకు ప్రాణభయం ఉందని, రక్షణ కల్పించాలని పోలీసులను కోరామని రమేశ్ కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా, ఈ విషయంపై ఎస్సైని వివరణ కోరగా స్పందించలేదు.

అభయాంజనేయస్వామి ఆలయ కమిటీ

తొర్రూరు, అక్టోబర్13 : తొర్రూరు మున్సిపాలిటీ పరిధి 5వ వార్డు దుబ్బ తండా (బంజారా నగర్)లోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ నూతన కమిటీని మాజీ గౌరవ అధ్యక్షుడు వాగ్యానాయక్ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా డాక్టర్ తేజవాత్ బాలాజీనాయక్, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ జైసింగ్‌నాయక్, కోశాధికారిగా భూక్యా తారాసింగ్, వైస్ చైర్మన్‌గా(డీవో) ధరావత్ శంకర్‌నాయక్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు భూక్యా విద్యాసాగర్, డాక్టర్ శ్రీనాథ్, టీచర్ శంకర్‌నాయక్, బాలాజీ, బాలకుమార్, హేమంత్, రవీందర్ పాల్గొన్నారు.

ఉదయ్‌చందర్ కుటుంబానికి పరామర్శ

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 13 : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చుక్కల ఉదయ్‌చందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆయన దశదిన కర్మలు నిర్వహించగా, సీఎం ప్రధాన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ నెహ్రూనాయక్ హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉదయ్‌చందర్ చిత్రపటం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ అందజేత

నర్సింహులపేట, అక్టోబర్ 13 : మండలంలోని కొమ్ములవంచ గ్రామానికి డొనికెన రామచంద్రు జ్ఞాపకార్థం అతడి కుమారుడు భిక్షం-కలమ్మ రూ.60వేల విలువైన ఫ్రీజర్ బాక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంట్లం, రమేశ్, సోమయ్య, సతీశ్, అశోక్, షాఫీ, అశోక్, శ్యాం, శ్రీను, దేవగౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

వెంకటేశ్ (ఫైల్)

బయ్యారం, అక్టోబర్ 13 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని కట్టుగూడెం, బయ్యారం క్రాస్ రోడ్ వద్ద ఆదివారం రాత్రి జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. బాలాజీపేటకు చెందిన పేర్ని వెంకటేశ్(34) గట్టుముఖాంబిక దేవాలయం దగ్గర జరిగిన ఓ శుభకార్యానికి హాజరై తిరిగి బైక్‌పై ఇంటికి వస్తుండగా, బయ్యారం నుంచి ఇర్సులాపురం బైక్‌పై వెళ్తున్న మరోవ్యక్తి క్రాస్ రోడ్ వద్ద ఎదురుగా ఢీకొట్టడంతో ఇద్దరూ కిందపడి గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వారిని మహబూబాబాద్ ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా వెంకటేశ్ మార్గ మధ్యంలోనే మృతిచెందాడు. తీవ్రగాయాలైన మరోవ్యక్తి చికిత్స పొందుతున్నాడు. వెంకటేశ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కల్యాణానికి బయలుదేరిన వేంకటేశుడు

గార్ల :బ్రహ్మోత్సవాల్లో మండల కేంద్రంలోని ఆలయంలోగల శ్రీదేవి, భూదేవి సమేత వేటవేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను వేద మంత్రాలతో పట్టణ పురవీధుల్లో ఆదివారం ఊరేగించారు. మర్రిగూడెంలో జరిగే బ్రహ్మోత్సవాలకు స్వామివారిని భక్తులు సాగనం పారు.

వర్షానికి కూలిన ఇల్లు

కూలిన ఇంటి గోడ

కేసముద్రం : మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మిర్యాల వెంకన్న ఇల్లు ఆదివారం కూలింది. ఐదు రోజుల నుంచి వరుసగా కురుస్తున్న వానలతో మట్టి గోడలు నాని ఇల్లు కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.